జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 26, జనవరి 2025 పేజీలు II



## మంత్రి పర్యటన, సభా స్థలిని పరిశీలించిన కలెక్టర్ మరియు ఎమ్మెల్యే



4లో..

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

- ప్రమాదాలకు దూరంగా ఉండాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ
- రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీను సిపి అంబర్ కిషోర్ ఝాతో కలసి ప్రారంభించిన మంత్రి
- స్వయంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడిపిన మంత్రి
- మీడియా ప్రతినిధులకు హెల్మెట్ లను అందజేసిన మంత్రి

వరంగల్ సిటీ, జనవరి 25(ప్రజాజ్యోతి): రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ ను వరంగల్ పోలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడిపారు.




IIలో..

# నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 25, ప్రజా జ్యోతి. ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో, తొమ్మిది సెల్ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

4లో..





# పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు






**సహాయ సహకారాలు అందించిన ప్రజలకు కృతజ్ఞతలు పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ**

**పరకాల, జనవరి 25, ప్రజా జ్యోతి.**

పరకాల మున్సిపాలిటీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని శనివారం రోజు ఆత్మీయ వీడుకోలు తీసుకోవడం జరిగింది. పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పాలకవర్గానికి వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పాలకవర్గానికి ముగింపు సమావేశం నిర్వహించి శాలువాలతో సన్మానించడం జరిగింది. తదనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మాట్లాడుతూ పరకాల పట్టణ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి మమ్ములను నడిపించిన పరకాల పట్టణ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, కృతజ్ఞతలు తెలిపారు. సమావేశ అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపాలిటీ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, మున్సిపాలిటీ పాలవర్గం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కవి కళాకారుడు మాన్యపు బిజేందర్ కు ఘన సన్మానం



**పాలకుర్తి జనవరి 25 ( ప్రజా జ్యోతి )** అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో చేనేత కళావెలుగులు అంశంపై చేనేత కలను కాపాడుకుందాం శీర్షికతో మాన్యపు విజేందర్ కవితను చదివి వినిపించారు. వారికి ప్రశంస పత్రం అందజేసి ఘనంగా సన్మానించారని శనివారం వారు తెలిపారు. . ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, అమృత్ కుమార్ జైన్, జేబీ రాజు, బి. మధుసూదన్, సరోజినీ దేవి, విభా భారతి,సి సంజయ్, సురేపల్లి రవికుమార్, వడ్డేపల్లి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో ఘనంగా ఓటర్ దినోత్సవ వేడుకలు



**రాయపర్తి ,జనవరి 25, ప్రజా జ్యోతి:** తహశీల్దార్ రాయపర్తి శ్రీనివాస్ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కు పైన, ప్రజా సామ్య వ్యవస్థ పైన ప్రజలకు, విద్యార్థులకు అవగాహనా కలిగించే విదముగా శనివారం రాయపర్తి మండల కేంద్రంలో మరియు గ్రామాలలో ర్యాలిలు మరియు ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించనైనది .మరియు ఉతమ బి. ఎల్. ఉపేందర్,పెరికవేడు మరియు స్వప్నవీణ మైలారం కు తహశీల్దార్ రాయపర్తి.శ్రీనివాస్ చే ప్రశంస పత్రములు ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నాయబ్ తహశీల్దార్ రాయపర్తి, జెడ్. పి ఎస్ .ఎస్. హెడ్ మాస్టర్ గారే కృష్ణమూర్తి మరియు ఉపాద్యాయులు, మరియు కిరణ్ కుమారి, సీనియర్ సహాయకులు, చంద్ర మోహన్ ఎం.ఆర్.ఐ.సంధ్య రాణి ఏ. ఆర్ ..ఐ వీరస్వామి సర్వేయర్, బి.ఎల్.ఓ.కే.రామచంద్రయ్య, విజయరాణి, కృష్ణవేణి, కవిత,చంద్రకళ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల పాఠశాలలో జ్ఞానోదయ వేడుకలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 25, ప్రజా జ్యోతి.**

ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ క్రాస్ రోడ్ లోని ఏకశిల ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఈ టెక్నో ప్రైమరీ స్కూల్ నందు నిర్వహించిన జ్ఞానోదయ వేడుకలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత స్కూల్ యాజమాన్యం వారు పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు... అనంతరం ఎన్.సి.సి విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు... తదనంతరం స్కూల్ విద్యార్థుల చేత నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రాం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ ప్రజల కోసం విద్య, వైద్యం, క్రీడలు, రైతుల కోసం నిత్యం కృషి చేస్తున్నానన్నారు. అలాగే విద్యార్థి, విద్యార్థినీలు ఉపాధ్యాయులకు, తల్లితండ్రులను గౌరవించాలన్నారు.అదే విధంగా పిల్లలందరూ నా విజ్ఞపి ఏదో బాబాల దగ్గర తాయితలు కట్టించుకుంటే సక్సెస్ కాలేరు. కష్టపటి చదివితేనే జీవితం లో సక్సెస్ అవుతారు అని పిల్లలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట గోపి కృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ లో నర్సంపేట డివిజన్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు యుగంధర్ ఆధ్వర్యంలో రోటరీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్. శరత్ చంద్ర చౌదరి చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తోట వైద్యానాద్, సెక్రటరీ అకినేపల్లి రాజశేఖర్, జిల్లా రోటరీ క్లబ్ సభ్యులు మోతే జెపాల్ రెడ్డి, దేవనూరి అంజయ్య, మోతె జెపాల్ రెడ్డి, బాదం రంజిత్, ఇరుకు కోటేశ్వర్ రావు, సైప సురేష్, సురేందర్ ,శివన్న,సురేష్, సుమన్, నామాల సత్య నారాయణ, ప్రణయ్, శ్రీరామ కిరణ్ తక్కలపెల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్హులందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలి

**పార్టీలకు అతీతంగా పేదవారికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి**

**బిజెపి పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి అని ఎంపిడిఓ కి వినతిపత్రం అందించిన బిజెపి నాయకురాలు శ్రీమతి గుండెబోయిన నాగమణి**



**గార్ల, జనవరి 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ పథకంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఏకపక్ష నిర్ణయాలతో వారు చూపించే వారికే డబుల్ బెడ్ రూం ఇళ్ళ ఎంపిక జరుగుతుంది అని గార్ల మండల ఎంపిడిఓ తెలియజేసూ వినతి పత్రం అందించిన మహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు శ్రీమతి గుండె బోయిన నాగమణి కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో పేద ప్రజల కోసం 3 లక్షలతో ఇల్లు నిర్మించాలనే ఉద్దేశించి , దేశంలో 3 కోట్ల ఇళ్ళు మంజూరు చేయటం జరిగింది .అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి 3లక్షల ఇళ్ళు మంజూరు చేసారని తెలియజేస్తూ ప్రస్తుతం గ్రామ సభల పేరుతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన వారికే డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేయటం సరైనది కాదు అని, అర్హత ఉన్న ప్రతి పేదవారికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలియజేస్తూ గార్ల మండల ఎంపిడిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల బిజెపి జనరల్ సెక్రెటరీ గుగులోత్ దేవా నాయక్ ,మండల గిరిజన మోర్చ అధ్యక్షులు వాంకుడోత్ వీర్యానాయక్, వీరన్న , రాంబాబు,రాజు, రమేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు .. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం

**– 18ఏళ్లు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలి**

**తొర్రూర్ ఆర్డీవో జి. గణేష్**



**మరిపెడ,జనవరి25(ప్రజాజ్యోతి):** ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని,18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తొర్రురు ఆర్డీవో జి.గణేష్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ తహసీల్దార్ డి. సైదులు ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ, మానవహారం,ముగ్గుల పోటీలు, కొత్త ఓటరు కార్డుల అందజేత,సీనియర్ ఓటర్ను సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తొర్రూర్ ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ జెండా ఊపి ప్రారంభించి, అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని,బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లో అత్యంత కీలకమైన పాత్ర ఓటుదే అన్నారు.18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటరు నమోదు చేసుకోవాలని, అంతే కాకుండా దేశ పాలన భాగస్వాములు కావటానికి ఓటు వేయాలని సూచించారు. ఓటు విలువను నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు వివరించాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి,పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనితా దేవి,ఆర్ఐ శరత్, సీతారాంపురం పాఠశాల హెడ్ మాస్టర్, మహేష్ గౌడ్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**టేకుమట్ల జనవరి 25 ప్రజాజ్యోతి న్యూస్**

**ప్రజా ప్రభుత్వ ఆదరణ చూసి బిత్తరపోతున్న బిఆర్ఎస్ నాయకులు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**

బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రభుత్వ%శీ% చేతగానితనంతో పేదల సంక్షేమాన్ని విస్మరించడం వల్లే నేడు గ్రామాలల్లో ఇన్ని సమస్యలకు కారణమని,కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి అవకతవకలకు అవకాశం కల్పించకుండా నిజమైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని, ఇందులో ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవని ఎవరు అనవసరంగా ఆందోళనలు చెందవద్దని ప్రజలను కోరారు.గ్రామసభల వద్ద ప్రజలను రెచ్చగొడుతున్న బిఆర్ఎస్ నాయకులు ఈ 10 సంవత్సరాలు పేద ప్రజలకు ఎందుకు ఇల్లు కట్టించలేదో,ఎందుకు రేషన్ కార్డు లు మంజూరు చేయలేదో,భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం ఎందుకు చేయలేదో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ఇప్పుడు ఏదో మీరు రాజకీయలబ్దికోసం రెచ్చగొడితే ఎవరు నమ్మరని అన్నారు. సంక్షేమ పథకాల ఎంపిక పూర్తిగా ప్రజాక్షేత్రంలో నిజమైన లబ్దిదారులకే అందించాలనే ఉద్దేశంతో కొంత ఆలస్యం అవుతుందన్నారు. అలాగే ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం మేరకు,ఆధార్ కార్డు ఆధారంగా ప్రజల ఆర్థిక స్థితిగతులను గుర్తిస్తూ సంక్షేమ పథకాలకు ఎంపిక జరుగుతుందని అందులో కొంత టెక్నికల్ సమస్య వల్ల కొందరి పేర్లు మిస్ అవ్వడం జరిగిందన్నారు.వారి నుండి దరఖాస్తులు తీసుకొని అధికారుల సమక్షంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని ఒక రోజుతోనే చేతులు దులుపుకునేది కాదని అన్నారు. ప్రజా ప్రభుత్వ%శీ%లో సంక్షేమ పథకాలను పరదర్శకంగా అమలు చేసి రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలనేది ఇందిరమ్మ లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేసి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం.జిల్లా వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు అడేపు సంపత్.మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్.ఎడ్ల రమేష్.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఐలయ్య.మండల నాయకులు కోయల చిరంజీవి వంగ నరేష్.మంద రవి.ఎంబడి రాయమల్లు.బొల్లి పైడి.ఎండీ ఫరూక్.తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభలో దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి




**పదో వార్డ్ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్.**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని పదవ వార్డులో ప్రజా పాలన లోదరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని.నాగిశెట్టి పద్మ ప్రసాద్‌లి శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ. వార్డులో దరఖాస్తు తీసుకున్న వారికి వెంటనే ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు పథకాలు అమలు కావడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎంతోమంది రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఇల్లు లేక స్థలం లేక నిరుపేదలు కష్టకాలంలో ఉన్నారని తెలిపారు. వెంటనే అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కె శ్రీ మాత. వై విజయ్ శంకర్ సంపత్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కల పెంపకం అభినందనీయం

**– తహశీల్దార్ శ్రీనివాస్**




**మహాముత్తారం,జనవరి 25. ప్రజాజ్యోతి**

పచ్చని మొక్కలతో ఆహ్లాదం పంచే ప్రకృతి వనంలో ఆరోగ్యానికి ఉపయోగపడే ఔషధ మొక్కలను పెంచడం అభినందనీయమని తహశీల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో ఔషధ మొక్కల పల్లె ప్రకృతి వనంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధ మొక్కల పెంపకం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. ఔషధ మొక్కల పెంపకం చేపట్టాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని, భావితరాలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలబడాలన్నారు. ప్రకృతి వనంలో ఔషధ మొక్కలు పెంచడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. రాబోయే కాలంలో ఔషధ చెట్లు మానవుడికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మొక్కలు నాటి ప్రతిరోజు ఆ మొక్కలకు నీరు పోసి పెంచడం ఆషామాషి కాదని, మొక్కలను కాపాడుతున్న నిర్వహణ కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ బానోత్ భాస్కర్ నాయక్, జూనియర్ అసిస్టెంట్లు మధు, సాగర్, నరేష్ నిర్వహణ కమిటీ సభ్యులు ఉన్నారు.

## గొర్రెల పెంపకందర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**వర్ధన్నపేట జనవరి 25 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోశనివారం గొర్రెలు మేకల పెంపకందర్ల సంఘం ( జి ఎం పి ఎస్) వరంగల్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్ కౌన్సిలర్ మంచాల రామకృష్ణ యాదవ్ ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కార్యదర్శి పరిక మధుకర్ యాదవ్ జిల్లా నాయకులు అబ్బార్ల రాజు యాదవ్, వెంకన్న, శ్రీధర్, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు...



# మంత్రి పర్యటన, సభా స్థలిని పరిశీలించిన కలెక్టర్ మరియు ఎమ్మెల్యే

**హసన్ పర్తి, జనవరి-25(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల ప్రారంభోత్సవం కోసం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణాలు, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం వస్తున్నారు. సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెల్లపెల్లి తిరుపతి,తహసీల్దార్ ప్రసాద్,ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, సీఐ చేరాలు, అగ్రికల్చర్ ఆఫీసర్ అనురాధ, ఇజిఎస్ ఏపీవో విజయలక్ష్మి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి,జోర్క పూల, తాళ్లపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పిహెచ్సి ని సందర్శించిన తమిళనాడు బృందం

**ఆత్మకూరు, జనవరి 25, ప్రజాజ్యోతి:** జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును, ఆసుపత్రులలో ఉన్న వసతులను సమీక్షించేందుకు గాను భారత ప్రభుత్వం పాపులేషన్ రిసర్చ్ సెంటర్ గాంధీ గ్రామ్, తమిళనాడు బృంద సభ్యులు ఆత్మకూరు పిహెచ్సి ని సందర్శించారు. డాక్టర్ రాజకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు, ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్, టిబి, ఇతర ఆరోగ్య జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో తెలుసు కోవడంతో పాటు, రికార్డులను పరిశీలించడంతో పాటు వైద్యాధికారులు మరియు సిబ్బంది తో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఏ. అప్పయ్య జిల్లాలో కార్యక్రమాల అమలు, ఆరోగ్య సూచికలను, మౌలిక వసతులను వివరించారు. బృంద సభ్యులు ఆసుపత్రి పరిసరాలను, పిహెచ్సి నుండి ఉపకేంద్రాలకు ఉన్న దూరం రిఫరల్ విధానం, 102,108, ఆర్‌బిఎస్‌కె సేవలను తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం పాపులేషన్ రిసర్చ్ సెంటర్ గాంధీ గ్రామ్, తమిళనాడు బృంద సభ్యులు డాక్టర్ రాజకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ.. ప్రభుత్వం అనేక ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నదని, డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, డాక్టర్ హిమబిందు, పివో డైటిసివో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారి డాక్టర్ స్పందన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.




## నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

మొదటి పేజీ తరువాయి

పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1) మణికాల కృష్ణ, మోరంపల్లి బంజర గ్రామం, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 2) ఎర్రగొల్ల శ్రీనివాస్ 36 సంవత్సరాలు,కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా 3) బిజిని వేముల వెంకటయ్య,57 సంవత్సరాలు, కుర్వపేట, వెల్నూరు గ్రామం, కర్నూలు జిల్లా,4) దరావ్సోత్ శ్రీను,45 సంవత్సరాలు,నక్రిపేట తండా బుర్గంపాడ్ మండల్, భద్రాద్రి కొతాగుడెం జిల్లా, 5) తేజావత్ శివ,34 సంవత్సరాలు, నక్రిపేట తండ బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 6) గుగ్లోత్ వీరన్న,26 సంవత్సరాలు, ముకమామిడి గ్రామం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం 7) ఉడుతా మల్లేష్, 26 సంవత్సరాలు, , ,కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా. 8) ఎర్రగొల్ల అజయ్, 25 సంవత్సరాలు, పెద్దపాపయ్యపల్లి గ్రామం, హుజూరాబాద్ మండలం ఇప్పుడు ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం, హనుమకొండ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. నిందితుల ను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హెూంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.




# జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ

మంగపేట, జనవరి 25(ప్రజా జ్యోతి ):జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం మంగపేట మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి తెలంగాణ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తదనంతరం మంగపేట మండల తహసిల్దార్ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు.వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు, ఉత్తమ బిఎల్ఓలకి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ టి రవీందర్,మండల విద్యా శాఖ అధికారిణి పొదెం మేనక , రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, మంగపేట మండల ప్రజలు పాల్గొన్నారు.



## మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

**యంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ**



**మంగపేట, జనవరి 25(ప్రజా జ్యోతి ):** ములుగు జిల్లా మంగపేట మండలకేంద్రంలో శుక్రవారం పంచాయితీ పారిశుధ్య కార్మికులతో కలిసి విలేకర్ల సమావేశంలో యంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ లక్ష డప్పుల లాంగ్ మార్చ్ ప్రపంచ చరిత్రలో మునుపెన్నాడు జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాబోతున్న మాదిగల మహా నాయకుడు మాన్య మంద కృష్ణ మాదిగ పిలుపుకు మంగపేట మండలంలో ప్రతి ఒక్క మాదిగ పారిశుధ్య కార్మికులు యువకులు డప్పు సంకన వేసుకొని వచ్చి విజయవంతం చేద్దాం అని అన్నారు.30 సంవత్సరాల జాతిని కాపాడుకుంటూ ఏబీసీడీ వర్గీకరణ పోరాటం చేసిన యోధుడు ఆరోగ్య శ్రీ సృష్టికర్త ఎస్సి వర్గీకరణ సారది మంద కృష్ణ మాదిగ పిలుపు చిన్న పెద్ద తేడా లేకుండా డప్పు కొట్టి ప్రతి మాదిగ అన్నలు యుద్దానికి డప్పులు సిద్ధం చేసుకోండి ఫిబ్రవరి 6 నా హైదరాబాద్ కు బయలు దేరండి అని మాదిగల డప్పుల మోతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుండెలు బేధారాలి వర్గీకరణ అమలు చేయాలి అని అన్నారు. యంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, లంజపెల్లి రవి మాదిగ, ఎంఈఎఫ్ మండల నాయకులు సత్తనపెల్లి అలివేలు మాదిగ,లంజపెల్లి పుల్లయ్య మాదిగ, లంజపెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, లంజపెల్లి లక్ష్మి మాదిగ, లంజపెల్లి రాజు మాదిగ, లంజపెల్లి తరుణ్ మాదిగ,గుండెటి సత్యం మాదిగ, లంజపెల్లి సమ్మయ్య మాదిగ పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన గ్రామసభలు

**రాయపర్తి జనవరి 25,ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు శనివారం మండల వ్యాప్తంగా ముగిసాయి. మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో తహసిల్దార్ ఎం. శ్రీనివాస్,జేతురాం తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీ ప్రియ, పానిష్ తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ కూచన ప్రకాష్, దుబ్బ తండ గ్రామం లో బాల దాస్, వాంకుడోత్ తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శృతి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాకేష్, పూర్ణ చందర్, కార్తీక్, పవన్ సాగర్, అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**- మంత్రి సీతక్కను కలిసిన టిఎన్జీఓస్ నాయకులు**

**- టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో శనివారం మంత్రి సీతక్కను ములుగు క్యాంప్ ఆఫీసులో కలిసి ముందస్తు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని,ఉద్యోగుల అన్ని పెండింగ్ సమస్యలను వివరించి త్వరలో పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య,కోశాధికారి కుమార స్వామి,ములుగు సిటి యూనిట్ కార్యదర్శి టి. ప్రదీప్,శ్రీధర్ రావు,ఉదయ్ కుమార్ రెడ్డి,ఈశ్వర్,శ్రీవాణి, జసింత,అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత,కార్యదర్శి భాగ్య లక్ష్మి,కన్వీనర్ సరోజ తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు

**– ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన,క్విజ్**

**– విజేతలకు బహుమతుల అందజేత**

**మరిపెడ,జనవరి25(ప్రజాజ్యోతి)**



పోటీ పరీక్షలతోనే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి వస్తుందని, బాల్యం నుంచే విద్యార్థులు తమ మేథోశక్తికి పదును పెట్టాలని తొర్రూర్ ఆర్డీవో జి.గణేష్ అన్నారు.శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ ఎంఈవో అనితా దేవి నేతృత్వంలో స్థానిక ఆడిటోరియంలో నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీలకు ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో (7 మండలాలు)ఇండోర్ స్టేడియం, మరిపెడలో జరిగిన పోటీల్లో సుమారు 60 మంది విద్యార్థులు 7 మండలాల నుండి పాల్గొన్నారు.అనంతరం వ్యాసరచనలో ప్రభుత్వ పాఠశాలల కేటగిరిలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ రాజోలు,కురవి మండలం,జి.రిషిత, కేజీబీవీ మరిపెడ రెసిడెన్షియల్ కేటగిరిలో ప్రథమ బి.లక్ష్మీ ప్రసన్న, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ డోర్నకల్ ద్వితీయ పి.హర్ష వర్ధన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరిపెడ,ప్రైవేట్ స్కూల్ విభాగంలో ఎస్. నమృత శ్రీ, సెయింట్ ఆగ్నేస్ స్కూల్, డోర్నకల్ అదే విధంగా ఉపన్యాస పోటీలలో ప్రభుత్వ విభాగంలో ప్రథమ స్థానం కే. వేదవ్యాస్, జడ్పీహెచ్ఎస్ మోదుగుల గూడెం, కురవి..ద్వితీయ ఎన్ స్వరూప,మోడల్ స్కూల్,మరిపెడ...రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ షేక్ సద్రీన్ మైనారిటీ స్కూల్,డోర్నకల్,..ద్వితీయ స్థానం డి. వరుణ్,సోషల్ వెల్ఫేర్ స్కూల్,మరిపెడ...ప్రైవేట్ విభాగంలో ప్రథమ స్థానం బి.నిత్య,గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్,మరిపెడ,..ద్వితీయ స్థానం టి. వైష్ణవి,సెయింట్ ఆగస్టీన్, మరిపెడ విజేతలుగా నిలవగా వారికి ఆర్డీవో జి. గణేష్,తహసీల్దార్ డి.సైదులు బహుమతి, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శ్రీశైలం,రామ్మోహన్,శాంసన్ తదితర ఉపాధ్యాయులు, సంధానకర్తలుగా మరిపెడ మండల సీఆర్పీలు వ్యవహరించారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**గార్ల,జనవరి 25 (ప్రజా జ్యోతి):** గార్ల మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్,ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తమ ఓటు హక్కును కల్పించు కొన్ని విధంగా కృషి చేయాలని కోరారు.ఎన్నికల సందర్భంలో ప్రతి ఓటర్ల విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఓటర్లను ప్రోత్సహించాల్సి ఉంది అన్నారు.మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము వేసే ఓటుభవిష్యత్తు తరాలకు మేలు చేసే విధంగా పరిపాలన తీసుకు రావచ్చన్నారు. కులమతాలకు బేధాలు లేకుండా పరిపాలన తీసుకురావడానికి ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటర్లకు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ డి రాజు నాగూర్, డాక్టర్ ఎం. రామ్మోహన్ రావు,డాక్టర్ డి. చార్లీ, బి.పున్నం చందర్, డాక్టర్ జి. సుందరయ్య, కె .శ్రీనివాసు,ఎం. వీరన్న బోధనేతర సిబ్బంది అరుణ్ రషీద్,హరికృష్ణ,పద్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తు చూపడానికేనా గ్రామసభలు?

**ప్రచార ఆర్భాటాలు తప్ప అర్హులకు ఒరిగింది శూన్యం**

**అజంజాహి మిల్లు తరహాలో భారీ పరిశ్రమ వరంగల్లో నెలకొల్పాలి**

**పేదల స్వాధీనంలోని భూములకు పట్టాలు ఇవ్వాలి**

**భూ కబ్జాలకు పాల్పడే రియల్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి**

**వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**నర్సంపేట/ప్రజాజ్యోతి :** గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ఎన్నికల హామీలను ప్రచారం చేసుకొని ప్రజలను మభ్య పెట్టి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి గ్రామ,వార్డు సభలు జరుపుతున్నారని ఎక్కడా కూడా ఒక్క లబ్ధిదారుని పేరు ప్రకటించకపోవడమే అందుకు నిదర్శనం అని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల హామీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అర్హులందరికీ తక్షణమే పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వం ప్రకటించిన అర్హులందరిని సమీకరించి ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర కమిటీ సమావేశాల సందర్భంగా ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 14 నెలలు కావస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఇంకా ఎన్నికల ప్రచార అస్త్రాలు గానే ఉన్నాయి తప్ప ప్రజలకు మాత్రం అందని ద్రాక్ష గానే మిగిలాయని అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయని చెప్తున్న ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లాను రాష్ట్ర రెండో రాజధానిగా గుర్తిస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం అన్యాయం అన్నారు. వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక నిధులు సాధించాలని కోరారు. అజంజాహి మిల్లు తరహాలో వేలాదిమందికి ఉపాధి కల్పించే విధంగా భారీ పరిశ్రమను వరంగల్ పట్టణంలో నెలకొల్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెగ్యులర్ చేసి ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న రియల్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు మాని ఎన్నికల హామీలను అమలు చేసి చిత్తశుద్ధి ప్రదర్శించాలని లేకపోతే గత పాలకులకు ఏ విధమైన పరిస్థితి వచ్చిందో అదే గుణపాఠం ఈ ప్రభుత్వానికి తప్పదన్నారు. వివిధ తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నికల హామీలపై ప్రణాళికాబద్ధంగా పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నగర నాయకులు ఐతం నాగేష్ పరిమళ గోవర్ధన్ రాజు ఎగ్గెని మల్లికార్జున్ అప్పన్నపూరి నరసయ్య మాలి ప్రభాకర్ రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి



**డివిజన్ కార్పొరేటర్ శివకుమార్**

**హసన్ పర్తి,జనవరి-25(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి 66వ డివిజన్ పాత మార్కెట్ వద్ద జరిగిన ప్రజా పాలన కేంద్రాన్ని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పర్యవేక్షించి. అర్హులు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డ్ దరఖాస్తు చేసుకున్న వారికి ఎవరైతే అర్హులు ఉన్నారో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టాడు సుమన్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంభకర్ సాయి, కాంగ్రెస్ నాయకులు, మండల అధికారులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి


**– ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్**

**– మూన్య తండాలో వీధి దీపాల ఏర్పాటుపై అభినందన**

**మరిపెడ,జనవరి25(ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,తండా అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావటం అభినందనీయమని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.శనివారం ఆయన మరిపెడ మండలంలోని రేఖ్యా తండా జీపి పరిధిలోని మూన్య తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 30వీధి దీపాలను ప్రారంభించారు. జీపీలోని ప్రజల సౌకర్యార్థం కాంగ్రెస్ రేఖ్యతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు లక్పతి నాయక్ తన సొంత ఖర్చులతో ఒక్కో వీధి దీపం రూ.1200లతో మొత్తం సుమారు రూ.50వేలతో ఏర్పాటు చేయటంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తండా అభివృద్ధి కోసం ముందుకు వచ్చి సౌకర్యాలుకల్పించటం అభినందనీయమని ఎమ్మెల్యేకొనియాడారు.నియోజకవర్గ వ్యాప్తంగా జీపీ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని,రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు వృథా ఖర్చులు చేయకుండా జీపీల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,కాంగ్రెస్ నాయకులు బానోతుమనోహర్, వాంకుడోత్ నరేష్,వాంకుడోతురమేష్,బాలు,గుగులోతు శ్రీనివాస్,హనుమా నాయక్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు సిద్ధమళ్ళ రమేష్





**భీమదేవరపల్లి జనవరి 25 ప్రజా జ్యోతి.**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ లో చేరిన మండల బిఆర్ఎస్ నాయకులు సిద్ధమళ్ళ రమేష్. శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తకొండ గ్రామానికి చెందిన సిద్ధమళ్ళ రమేష్ కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.సిద్ధమాళ్ళ రమేష్ మాట్లాడుతూ గతం లో తెలంగాణ ఉద్యమ సమయం లో భీమదేవరపల్లి మండలం లో కీలకంగా పనిచేయడం జరిగింది. ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీలో మండల ఉపాధ్యక్షులు గా పనిచెయ్యడం జరిగింది. నేను దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ , కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ చేస్తున్నా అభివృద్ధి కి ఆకర్షితున్నీ అయి బీజేపీ లో చేరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైడిపెల్లి పృధ్విరాజ్ గౌడ్. గండు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'రేవూరి మిత్ర మండలి' తరపున ఆర్థిక సహాయం

**దామెర, జనవరి 25, ప్రజాజ్యోతి:** రేవూరి మిత్ర మండలి ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఊరుగొండ గ్రామంలోని కునాటి సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిట్ల శ్రావణ్ గారి తల్లి మరియు మేకల బాబు గారి తల్లి ఇటీవల వివిధ కారణాలతో మరణించారు. శనివారం మూడు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రేవూరి మిత్ర మండలి తరపున 50 కిలోల బియ్యం చొప్పున ఆర్థిక ఆర్థిక సహాయం అందించారు. రేవూరి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కునాటి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు కందికొండ సంపత్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు వేల్పుల మధుకర్, సమ్మక్క సారలమ్మ డైరెక్టర్



భూపతి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి వీరయ్య, మేకల రవి, కోల రాజు, చెట్టుపల్లి మధుకర్, జన్ను కుమార్, జన్ను సారయ్య, మాజీ వార్డ్ మెంబర్ సాంబయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**ఆత్మకూరు, జనవరి 25, ప్రజా జ్యోతి:** ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దాహనం చేశారు. ఈ సందర్భంగా కమలాపురం రమేష్ మాట్లాడుతూ.. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి 10 సంవత్సరములు పరకాలలో రాక్షస పాలన చేసి పరకాల లోని వనరులను సంపదను దోచుకుని కాంట్రాక్టర్ గా అవతారమెత్తి ఎన్నో అక్రమాలకు పాల్పడినారన్నారు. అతనికి తగిన బుద్ధి చెప్పిన ప్రజలు



సౌమ్యుడు అయిన రేవూరి ప్రకాష్ రెడ్డి ని గెలిపించారన్నారు. అలాంటి నాయకుడి మీద ఆరోపణలు చేస్తే నియోజకవర్గంలో ధర్మారెడ్డిని తిరగనీయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న దామెర బూత్ లెవల్ అధికారులు




**దామెర, జనవరి 25, ప్రజాజ్యోతి:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఇచ్చిన అవార్డుల్లో దామెర బూత్ లెవల్ అధికారులు అవార్డులు అందుకున్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరు కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ గారి చేతుల మీదుగా 104 పరకాల అసెంబ్లీ నియోజక వర్గం నుండి ఉత్తమ అవార్డు లు అందుకున్నారు. ఉత్తమ ఏ ఈ ఆర్ వో తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఉత్తమ సూపర్వైజర్ అవార్డు అందుకున్న మురళి, జూనియర్ అసిస్టెంట్, గ్రామ ఉత్తమ బిఎల్వో గా పులుకుర్తీ ఆశ వర్కర్ రమణ అవార్డు తీసుకున్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, జనవరి 25, ప్రజా జ్యోతి :** ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ పాఠశాల వరకు రెవెన్యూ అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి నూతనంగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లకు ఓటర్ ఐడి కార్డులు అందించారు. అనంతరం హై స్కూల్ నందు విద్యార్థులు, మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకోవాలని యువతను ఉత్తేజ పరిచేవిధంగా అవగాహన కల్పించే విధంగా ప్రోగ్రాం ద్వారా అందరికీ ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచేలా చేయుచున్నామని తెలిపారు. 18 సంవత్సరములు నిండిన వారు ప్రతి ఒక్కరు ఓటుని వినియోగించుకోవాలని భారత ఎలక్షన్ కమీషన్ పుట్టిన రోజు కావున ఈ రోజున జరుపుకుంటున్నామని తెలియచేసినారు. ఎలక్షన్ కమీషన్ వారు జారీచేసిన ప్రతిజ్ఞను ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు, రెవిన్యూ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ బూత్ స్థాయి అధికారినిగా 'సాజిద'




**ఆత్మకూరు, జనవరి 25 ప్రజా జ్యోతి:** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సాజిద బేగం ఉత్తమ బూత్ స్థాయి అధికారినిగా ప్రశంస పత్రం అందుకుంది. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అవార్డులను అందించారు. ఎలక్షన్ విధులలో, నూతన ఓటర్లను గుర్తించి ఓటర్లకు సకాలంలో సేవలు అందించినందుకు ఈ అవార్డు అందించారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎలక్షన్ అధికారుల చేతుల మీదుగా సాజిదా ప్రశంషా పత్రాన్ని అందుకుంది. ఈ అవార్డు కి సహకరించిన తహశీల్దార్, సూపర్వైజర్ లకు సాజిదా కృతజ్ఞతలు తెలిపింది.

# ముల్కనూర్ డైరీ సందర్శించిన ఫ్రెంచ్ దేశస్తులు

భీమదేవులపల్లి జనవరి 25 ప్రజా జ్యోతి.... ముల్కనూర్ మహిళా సహకార డైరీ ని అగ్రిపాస్ అగ్రి టూర్ నుండి 50 మంది ఫ్రెంచ్ దేశస్తులు సందర్శించారు.శనివారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని మహిళల చే నిర్వహించబడుతున్న ముల్కనూర్ మహిళా సహకార డైరీ నీ ఫ్రెంచ్ నేషనల్స్ సందర్శించి డెయిరి స్థాపన విధానము, డెయిరి వల్ల సభ్యులకు కలుగు లాభాలు, సబ్సిడీ , పాడి పశువుల సంరక్షణ సేవలు తెలుసుకుని, డెయిరి ప్లాంట్ ప్రాసెసింగ్ విభాగం సందర్శించి ప్రాసెసింగ్ , పాల పరీక్ష పద్ధతులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరీ అధికారులు పవర్ ప్రజెంటేషన్ ద్వారా సంఘ అభివృద్ధి విధానాన్ని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆ దేశస్తులు ములుకనూర్ మహిళా డెయిరి సక్సెస్ విధానం అభినందనీయం అన్నారు. గేదెల వద్ద నుండి పాలు తీయు విధాన ము, గడ్డివిత్తనాల సాగు విధానం తిలకించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధికారులతో పాటు ఫ్రెంచ్ దేశస్తులు, రైతులు, సభ్యులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవాలను ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, అతిథిగా జయముకి కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు, వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, ఖేలో భారత్ క్రీడోత్సవాల వరంగల్ జిల్లా ఇన్చార్జి బెల్లం కార్తీక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ దేశంలో యువత రోజు రోజుకు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసై ఏంతో మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోతున్నారు.విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర సమరయోధులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని యువతకు సూచించారు. నేతాజీ కి జయంతి ఏ కానీ వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర సమరయోధుడు అని విద్యార్థులతో అన్నారు, స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు హిందుత్వాన్ని, భరత దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. భరత సంస్కృతినీ ప్రపంచ దేశాలకు చెరవేసిన మొట్ట మొదటి వ్యక్తి స్వామీ వివేకానంద. వీరిద్దరి అడుగు జాడల్లో ప్రతినిత్యం ఏబీవీపీ నడుస్తుంది అని అన్నారు, ఒక అప్పటి కాలంలో దేశానికి సైనిక దళాన్ని, దేశభక్తులను,స్వాతంత్ర సమరయోధులను అందించినటువంటి పంజాబ్ రాష్ట్రం నేడు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు అలవాటు పడి పంజాబ్ రాష్ట్రం నాశనం అవుతుంది అనిమాట్లాడారు.భగత్ సింగ్, రాజ్ గురు , సుక్దేవ్ లాంటి మహా వీరులు పుట్టిన ఈ నెలలో నా దేశ యువత నేడు మత్తుపదర్థలకు అలవాటు పడి చెడిపోతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో విచ్చల విడిగా డ్రగ్స్ రాకెట్ దందాలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి అని, ప్రభుత్వాలు కట్టడి చేసిన బయటి రాష్ట్రాల్లో నుండి అక్రమ రవాణా జరుగుతుంది అని దీనికి ఆనకట్ట వేయాలంటే కేవలం దేశ యువత తోనే సాధ్యం అవుతుంది అని మాట్లాడారు. దేశంలో క్రీడారంగంలో యువకులను రాణించాలని, వారి ప్రతిభను కలశాల క్యాంపస్ నుండి దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు తయారు చేసే కేంద్రంగా భరత్ ముందుకు వెళుతుంది అని అన్నారు. ఖేలో భారత్ అనేది దేశంలోనీ ప్రతీ కలశాల, పాఠశాల క్యాంపస్ లలో ఏబీవీపీ నిర్వహిస్తుందని నషా విముక్త భారత్ ను తయారు చేయడమే ఏబీవీపీ ఏకైక లక్ష్యమని మాచర్ల రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్, కార్యకర్తలు ప్రణయ్, ప్రదీప్, కిరణ్, అభిరామ్, సాయికృష్ణ, కలశాల పి ఈ టీ లు,వెంకట్, వెంగళరావు, సతీష్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ల శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకే స్కెచ్చింగ్ టూర్



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 25:** గణపురం గ్రామంలో కోటగుళ్ళు ఆలయం లో చిత్రాల సేకరణ అనంతరం హైదరాబాద్ లో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు స్కెచ్చింగ్ లో పాల్గొన్న రెండు రాష్ట్రాలకు చెందిన 60 మంది చిత్రకారులు టార్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య కోటగుళ్లలో ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం కాకతీయుల నిర్మించిన అద్భుత శిల్ప సంపద ఉన్న కోటగుళ్ల చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పేందుకే జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్కెచ్చింగ్ టూర్ ఏర్పాటు చేసినట్లు టార్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య తెలిపారు. శనివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల అపురూప శిల్పకళ వైభవశాల గణపేశ్వరాలయ సముదాయం(కోటగుళ్ల)లో సేవా టూరిజం, టార్చ్ సంస్థలు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించింది.మొదట ఆలయాల ప్రాంగణంలో సంస్థల సభ్యులు, పర్యాటకులు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన పర్యాటకులకు జాతీయ పర్యాటక దినోత్సవం ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో నిష్ణాతులైన చిత్రకారులను ఆహ్వానించడం జరిగిందని వారి పెన్సిల్ తో వేసే చిత్రాలను సేకరించి త్వరలో హైదరాబాదులో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన రెండు తెలుగు రాష్ట్రాల నిపుణులైన 60 మంది చిత్రకారులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ క్రమంలో గణపేశ్వరాలయం సముదాయం శిల్పాల చిత్రాలను చిత్రకారులు పెన్సిల్లతో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గీసిన ఈ ఆలయాల చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కల్పించి వాటికి గొప్ప ఖ్యాతిని తేనున్నట్లు తెలిపారు. కాగా కాకతీయుల కోటగుళ్ల శిల్ప సంపద రామప్ప వలె అద్భుతంగా ఉందని ఈ ఆలయ సముదాయాన్ని సందర్శించిన వారికి మరువలేని మధురానుభూతి ఉంటుందన్నారు. తాము ఆలయాల శిల్పాలను చూసి పులకించిపోయామని తెలిపారు. కార్యక్రమాన్ని సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్,, పురావస్తు శాఖ ఏడి మల్లు నాయక్ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థలకు చెందిన కట్ట శ్రీనివాస్, శేష బ్రహ్మం, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో రంగోలి లతో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 25** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగోలి కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. చెల్పూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, ఆర్ఐ రెహమత్, అశోక్,పంచాయతీరాజ్ సిబ్బంది,




రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**ఎస్ఐ రేఖ అశోక్**

**సీసీ కెమెరాల ఏర్పాటు మాధవ రావుపల్లి కాలనీ వాసుల ఆర్థిక చేయుత**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 25** గణపురం మండలంలో నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాల కు అన్ని వర్గాలు ముందుకు వచ్చి సహకరించాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. మండలంలోని మాధవరావుపల్లి కాలనీవాసులు కమ్యూనిటీ పోలీసులో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు విషయమై గణపురం ఎస్ఐ గ్రామస్తులతో మాట్లాడి సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించగా వారు ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటుకు కావలసిన రూ.లక్ష ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో శనివారం సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసే టెక్నీషియన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని మాధవరావు పల్లి కాలనీవాసులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు రూ. లక్ష అందజేసిన మాధవరావు పల్లి కాలనీవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప క్రీడాదుస్తుల వితరణ

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ ప్రముఖులు కార్తికేయ ఇండస్ట్రీస్ యజమానులు విభూతి శివకుమార్, విభూతి సోమశేఖర్, తమకు బాల్యంలో విజ్ఞానాన్ని అందించిన పాఠశాల అయినటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాపురం లో ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులకు ఒక జత ఏకరూప క్రీడా దుస్తులు ( స్పోర్ట్స్ యూనిఫాం ), ఒక జత బూట్లు మరియు నోట్ బుక్స్ ఉచితంగా అందజేశారు. దాదాపుగా 45 వేల రూపాయల విలువ కలిగిన ఈ వితరణను వారి సేవా సంఘం అయినటువంటి రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ తరపున వారు విద్యార్థులకు ఈ సంవత్సరపు గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా అందజేశారు. పాఠశాల ఆవరణలో శనివారం నాడు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జయశ్రీ అధ్యక్షతన, రోటరీ క్లబ్ నర్సంపేట ఆధ్వర్యంలో ఈ దాతృత్వ వితరణ కార్యక్రమం జరిగినది. ఇట్టి సమావేశానికి రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి కాట్రగడ్డ, అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్ , తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి శ్రీ తోట వైద్యనాథ్, నర్సంపేట రోటరీ క్లబ్




అధ్యక్షులు యుగేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు దుస్తులు మరియు బూట్లను అందజేశారు. ఈ సంవత్సరం రిపబ్లిక్ డే రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల మాదిరి స్పోర్ట్స్ యూనిఫాంలో కనిపించబోతున్నారని సమావేశానికి హాజరైన గ్రామస్తులు సంతోషం వెలిబుచ్చారు. ఈ వితరణ సమావేశంలో రోటరీ క్లబ్ నర్సంపేట బాధ్యులు రాజశేఖర్, జయపాల్ రెడ్డి, రాహుల్ మరియు లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ అయినటువంటి పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ తప్పేట రమేష్, ఉపాధ్యాయులు ఇంద్ర కర్నాకర్, పద్మ, రమణయ్య, సురేష్, వీరస్వామి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలతో ప్రజలను మోసం చేస్తుంది

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్**

**పాలకుర్తి జనవరి 25( ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తే స్థానిక ఎన్నికలు సర్పంచ్ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ తెలిపారు. మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నవీన్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేస్తామని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలు చేస్తే స్థానిక ఎన్నికలలో సర్పంచి ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజల చేతుల్లో ఓడిపోతారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు చేసుకున్న ప్రతి



అర్హులకు ఇవ్వాలని, రైతుల రుణమాఫీ, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ కొందరికే అందుతుందని తెలిపారు..సమావేశంలో బొబ్బల అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు బానోత్ మహేందర్ నాయక్, మామిండ్ల శోభన్,కీర్తి రాజ్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా ఓటర్ దినోత్సవ ర్యాలీ

**గణపురం,ప్రజాజ్యోతి జనవరి 25** గణపురం మండల కేంద్రంలో శనివారం ఓటర్ దినోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై మానవహారం చేపట్టారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులతో కలిసి విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్, దూలం కుమారస్వామి గౌడ్, డిటి భాస్కర్, ఎమ్ ఆర్ ఐ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి




ఉమ్మల్ల విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తోటి జర్నలిస్టు కుమారున్ని పరామర్శించిన టిఎస్ జేయు జిల్లా నాయకులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** తోటి జర్నలిస్టు మిత్రుడు ములుగు మెట్రో ఉదయం స్టాఫ్ రిపోర్టర్ చుంచు రమేష్ చిన్న కుమారుడు(వికలాంగుడు) అనారోగ్యంతో ఆపరేషన్ చేసుకుని ఇంటికి వచ్చిన సందర్భంలో టిఎస్ జేయు - ఎన్ యుజే(ఐ)యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం ములుగు జిల్లా కమిటి సభ్యులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటి సభ్యులు మాట్లాడుతూ..టిఎస్ జేయు - ఎన్ యుజే(ఐ) యూనియన్ నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు - ఎన్ యుజే(ఐ)ములుగు



జిల్లా కమిటీ అధ్యక్షుడు చల్లగురుగుల రాజు వర్ధన్, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్,ఉపాధ్యక్షుడు హరి నాథ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంచర్ల రాజు,ఈసి మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, అలుగోజు కోటి,లింగాచారి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ పోస్టింగ్ ఆర్డర్స్ తీసుకున్న టిఈఈ 1104 యూనియన్ సభ్యులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
టిఈఈ 1104 యూనియన్ భూపాలపల్లి సర్కిల్ లో టిఈఈ 1104 యూనియన్ భూపాలపల్లి డివిజన్ నూతన సభ్యులు నూతన జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్స్ పోస్టింగ్ ఆర్డర్స్ శనివారం తీసుకున్నారు. టిఈఈ 1104 యూనియన్ భూపాలపల్లి డివిజన్ నూతన సభ్యులైన జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్స్ ఎల్. సుప్రజ,ఎ.స్వరూప,జి.రాకేష్, బి.మురళీక్రిష్ణలు టిఈఈ 1104 యూనియన్ సభ్యులను భూపాలపల్లి డివిజన్ ఏఏఓ/ఈఆర్ఓ జాయిన్ చేయడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు నూతనంగా జాయిన్ అయిన జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లకు (నూతన టిఈఈ 1104 యూనియన్ సభ్యులకు) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ (టిజిఎన్ పీడిసిఎల్) అదనపు కార్యదర్శి కె. రంగారావు,భూపాలపల్లి ప్రాంతీయ అధ్యక్షుడు షేక్ జహురొద్దీన్,రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పి.జగదీష్,కార్య నిర్వహక అధ్యక్షుడు ఒంటేరు మల్లయ్య,అదనపు కార్యదర్శి ఎస్.నర్సింగ రావు,రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పి.జగదీష్, భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎం.శ్రీధర్ రెడ్డి,సెక్రటరీ కె.శ్రీకాంత్, కార్య నిర్వాహక అధ్యక్షుడు గుర్రం సుమన్,అదనపు కార్యదర్శి కె.నరేష్,కోశాధికారి బి.రాజు, ములుగు డివిజన్ కార్యదర్శి ఎం.శ్రవణ్ కుమార్ సీనియర్ నాయకులు ఎల్.కేశవ రావు,వి. సాయిరాం, జి.రాజు, ఎన్.లావణ్య,టి. స్వరూప,ఎం.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా హెరిటేజ్ వాక్




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప దేవాలయం దగ్గర జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా శనివారం సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, టార్చ్ సంస్థ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ నిర్వహించడం జరిగింది. హెరిటేజ్ వాక్ లో స్థానిక ప్రజలు దేవాలయానికి వచ్చిన టూరిస్టులు డోర్నకల్ నుండి వచ్చిన బ్రిలియంట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది సేవా టూరిజం వాలంటీర్స్ టార్చ్ సంస్థ వాలంటీర్స్ హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాకతీయుల చరిత్ర, పర్యాటక దినోత్సవ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ సూర్యకిరణ్,కేంద్రపురావస్తు శాఖ ఇంచార్జి కుమార స్వామి,సిబ్బంది,పర్యటక శాఖ గైడ్స్ తాడబోయిన వెంకటేష్,విజయ్,టార్చి సంస్థ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు నష్టపరిహారం చెల్లించకపోతే షాపులు తెరవనియం

**వ్యవసాయ ఏడితో రైతులు వాగ్వాదం.**

**. మీరు వచ్చిన దారినే వెళ్ళండి సార్.**

**డోర్నకల్ జనవరి 25 (ప్రజా జ్యోతి)...** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గత పది రోజులుగా చిలుకోడు గ్రామంలో ఫెర్టిలైజర్ షాపులలో మోసం జరిగిందంటూ మోసపోయామంటూ మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల కింద నకిలీ మందు విక్రయించారని షాపుల వద్ద నిరసన వ్యక్తం చేశారు. అదే విధంగా నాలుగు షాపులను మూసివేశారు. శనివారం మానుకోట జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ ఏవో మురళీమోహన్ చిలుకొడు గ్రామంలో ఫెర్టిలైజర్ షాపును తెరిపించడంతో రైతులు వాగ్వాదం చేశారు. మొదలు వాడిన మందులు పనిచేయగా రెండోసారి వారిని మందులు పని చేయకపోవడం పై మందులు అవి నకిలీ అని రైతులు ఆందోళన చేశారు. వీటి వాడటం వల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు మండిపడ్డారు. దీనిపై స్పందించిన అధికారులు దుకాణాలలో కొన్ని పై మందులను ల్యాబ్ పంపించిన దుకాణాలను స్వీజ్ చేశారు. విషయం తెలుసుకున్న గ్రామ రైతులు ల్యాబ్ పంపించిన రిపోర్ట్ రాకముందు దుకాణాలు తిరిగి తేరిపించడంపై రైతులు అధికారులపై ధ్వజమెత్తారు. రైతులు అడిగిన పలు ప్రశ్నకు సమాధానం ఇవ్వలేని అధికారులు తిరిగి దుకాణన్నీ బంద్ చేయించి వచ్చిన దారే వెళ్లారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు మేము కలిసికట్టుగా పోరాడుతామని తెలియజేశారు. మాకు నష్టపరిహారం కట్టించని ఎడల ఎంతమంది అధికారులు వచ్చినా ఇదే రిపీట్ అవుద్దని హెచ్చరించారు.



## సమాచార హక్కు చట్టం పోస్టర్లను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్

**సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్**

**మొగుళ్లపల్లి జనవరి 25 ప్రజాజ్యోతి:** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను చికోటి ప్రవీణ్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు. సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార కార్తీక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఫోరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటీ, జనవరి 25 (ప్రజాజ్యోతి):** నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని మంత్రి కొండా సురేఖ శనివారం ఆవిష్కరించారు. వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని మంత్రి నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ వికలాంగుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరిగింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ ప్రకారంగా ఇవ్వాలని, మరియు జిల్లాకు ఒక వికలాంగుల భవనం కావాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి జిల్లాలలో వికలాంగుల భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అర్హులైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇస్తామని తెలపడం జరిగింది. దీనికిగాను జిల్లాలోని దివ్యాంగులు అందరి తరపున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు



చదలవాడ లక్ష్మీనారాయణ, గడల రమేష్, వరంగల్ జిల్లా దివ్యాంగ నాయకులు బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, పోరండ్ల సంపత్, దీకొండ సాయిరామ్, చెన్నూరి మహేష్, అంకం సంపత్ మండల అశోక్, ఆదేపు వెంకటేష్, హనుమకొండ జిల్లా నాయకులు అఫ్జల్, బాలు, తిరుపతి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరేష్ మరియు అనేకమంది దివ్యాంగులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో మంత్రి కొండా సురేఖ పర్యటన

**వరంగల్ సిటీ, జనవరి 25(ప్రజాజ్యోతి):**

నగరంలోని 42 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు కందగట్ల హరిత భర్త కోటేశ్వర్ మరణించినందున శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ కోటేశ్వర్ మృతదేహం వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కందగట్ల హరిత కుటుంబాన్ని ఆదుకుంటామని, వారికి ఇల్లు లేనందున డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా చూస్తానని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్లోని బైపాస్ రోడ్ లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను మంత్రి కొండా సురేఖ సందర్శించి కళాశాల ఆవరణతో పాటు, డైనింగ్ హాల్, కిచెన్ రూమ్ తదితర వాటిని పరిశీలించినారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజక వర్గానికి సంబంధించిన సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల డిగ్రీ కళాశాల ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగు తున్నందున ఈ కళాశాలకు ప్రభుత్వ భూమిని




కేటాయించి సొంత భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. విద్యార్థినిలు అందరూ చదువుపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిలావరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విరాటి రాధిక తో పాటు సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జీవితంమీద విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**వెంకటాపురం,జనవరి 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వాడగూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.వెంకటాపురం ఎస్సై కొప్పుల. తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బెస్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వాడగూడెం గ్రామానికి చెందిన గుండారపు.వెంకటేశ్వర్లు(46)వ్యవసాయకూలీ గత కొంతకాలంగా(అనారోగ్యం)తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నాడని తెలిపారు.అతని భార్య అంజలి కూడా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండడంతో మనస్థాపం చెంది ఈనెల 23న సాయంత్రం ఇంటి నుండి వెంకటాపురంలో ఉన్న తన కూతురు ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయి బెస్తగూడెం గ్రామ శివారులోని మరికాలకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న అటవీ ప్రాంతంలో జీవితం మీద విరక్తి చెంది టాబ్లెట్లు వేసుకుని బలవన్మరణానికి పాల్పడినాడని మృతుని సోదరుడు గుండారపు.సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.



## కోమటిపల్లిలో కొండగొర్రె పిల్లలు స్వాధీనం



**మంగపేట, జనవరి 25(ప్రజా జ్యోతి ):అడవికి** మేతకు వెళ్లిన మేకల మందలో రెండు కొండగొర్రె పిల్లలు కలిసి ఇంటికి వచ్చిన ఘటన మండలంలోని కోమటిపల్లిలో చోటుచేసుకుంది. కోమటిపల్లికి చెందిన ఓ మేకల కాపరి శుక్రవారం ఉదయం అడవికి మేత కొరకు మేకలు, గొర్రెలు తోలుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చే క్రమంలో మేకల మందతో కలిసి ఇటీవలే పుట్టిన రెండు కొండ గొర్రె పిల్లలు ఇంటికి రావడంతో గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లోనే ఉంచుకున్నాడు. ఆ నోటా ఈ నోటా విషయం మండల ఫారెస్టు అధికారులకు తెలియడంతో వారు శనివారం ఉదయం రెండు కొండగొర్రె పిల్లలను స్వాధీనం చేసుకుని హన్మకొండ హంటర్ రోడ్డులోని కాకతీయ జూలాజికల్ పార్క్ కు తరలించారు.

## ప్రశంసా పత్రాలు అందజేత



**వాజేడు, జనవరి 25, ప్రజాజ్యోతి:** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు మండలానికి వచ్చిన బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులను శనివారం తహసిల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ చీఫ్ ఎలక్షన్ ఆఫీస్ నుండి వచ్చినటువంటి ప్రశంసా పత్రాలను వాజేడు మండలంలో బెస్ట్ ఎలక్షన్స్ బూత్ లెవెల్ అధికారులుగా పనిచేసిన కావిరి బాలచంద్ర మూర్తి, కే.దేవకుమారి, బెస్ట్ ఎలక్షన్స్ సూపర్వైజర్ గా కుందమల్ల నాగరాజు లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటి, ఆర్ఐ కుమారస్వామి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వెంకట్రావు జన్మదిన వేడుకలు

**వాజేడు, జనవరి 25, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి భద్రాచలం ప్రజలకు సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల వాసు బాబు, చెన్నం ఎల్లయ్య, ఎస్కే కాజావలి, కాకర్లపూడి కళ్యాణ్, తల్లడి నాన బాబు, సేవాదళ్ మండల అధ్యక్షుడు రాణి మేకల రాంబాబు, కాళీ బాబు, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి





ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు హెల్మెట్ లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాల పై అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కే రన్ పోస్టర్ ను ఆవిష్కరించిన నగర మేయర్ సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**

**వరంగల్ సిటీ, జనవరి 25(ప్రజాజ్యోతి):** తెలంగాణ స్టేట్‌హా జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను శనివారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి అభినందనలు తెలియజేశారు. మరియు ఇట్టి 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, కార్యవర్గ సభ్యులు నీరుటి శ్రీహరి, నాగపూరి అవినాష్, అడుప అశోక్, కౌడగానీ మోహన్ రావు, కమలాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ కార్యదర్శిని దుర్భాషలాడుపు బెదిరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**ఎస్సై కి ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి అభిలాష్.**

**రాయపర్తి, జనవరి 25, ప్రజా జ్యోతి:** మండలంలోని వాంక్ డోత్ తండ పంచాయతీ కార్యదర్శి నీ చరవాణి ద్వారా శనివారం దూషిస్తూ బండ బూతులు తిడుతూ చంపుతానని బెదిరించి న వాంకు డోతుతండాకు చెందిన వాంకుడోత్ రవీందర్ తండ్రి బాలు పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు అభిలాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం తండాలో ప్రజా పాలన గ్రామసభలో తనకు ఇందిరమ్మ ఇల్లు రావాలని, లేని తీరుకు చంపుతానని ఎకరం భూమి అమ్మి అయినా నీ అంతుచూస్తానని బెదిరింపులకు పాల్పడిన నా నా బండ బూతులు తిట్టిన వ్యక్తి వాంకుదోత్ రవీందర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని ఆయన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఓటు మన చేతిలో వజ్రాయుధం

**– కోడిమాల శ్రీనివాసరావు**

**వరంగల్ సిటీ, జనవరి 25 (ప్రజాజ్యోతి):** జిల్లా ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించిన 5వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున ఏవివీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాధిక మరియు కోడిమల శ్రీనివాసరావు




పర్యవేక్షణలో వాలంటీర్లు ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమంలో ఫ్లాష్ మాబ్ ఓటర్ సింబల్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రూపొందించిన ఓటర్ చైతన్య కరపత్రములను వరంగల్ జిల్లా న్యాయమూర్తి నిర్మల గీతాంబా, జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్ ఆహుతులను ఆకర్షించిన ఫ్లాష్ మాబ్ నిర్వహించిన వాలంటీర్లను మరియు పోగ్రామ్ అధికారులైన రాధిక మరియు కోడిమాల శ్రీనివాసరావు లను అభినందించారు. ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ ముఖ్య ఉద్దేశం ప్రజల్ని చైతన్యపరిచి అత్యధికంగా వంద శాతం ఓటర్ నమోదు మరియు ఓటు వినియోగం అని అన్నారు. ఓటును మించి ఏమీ లేదు.. ఓటు మన చేతిలో వజ్రాయుధం.. నినాదంతో ప్రజలను చైతన్య పరచడం ప్రపంచంలో అత్యధిక ఓటర్లు ఉన్న దేశంగా సుమారు 99 కోట్ల మంది ఓటర్లుగా నమోదు అయ్యారని తెలిపారు. ఓటు హక్కు చాలా ముఖ్యమని దీన్ని సరియైన రీతిలో మంచి అభ్యర్థిని ఎన్నుకున్నట్లయితే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని కాబట్టి నిజాయితీ, సేవాగుణం, మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని తద్వారా సమాజము, దేశము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సంజీవ, అధ్యాపకురాలు డాక్టర్ ఎస్ అనిత, సీనియర్ వాలంటీర్లు రాకేష్ ,దివ్య ,ఎండి ఫయాజ్, దేవిశ్రీ ప్రసాద్, సాత్విక్, చిరంజీవి, రాజకుమార్, రాజశ్రీ, కరిష్మా, ఇందుమతి, మన్మిత, నికిత పాల్గొన్నారు.

## నర్సంపేటలో జాతీయ ఓటర్ల దినోత్సవం

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** జాతీయ ఓటర్ల దినోత్సవం-2025ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవాళ(శనివారం) ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం ఈసీఐ స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా నేడు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది "నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్" థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా నేడు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది "నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్" థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.దేశంలో యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల



దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం.. యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు( ఈ పి ఐ సి ) మంజూరు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అమలులోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈరోజును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఏసిపి, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కొరకు భారీ ర్యాలీ

**వాజేడు, జనవరి 25, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల అధికారులు విద్యార్థులతో కలిసి శనివారం బుల్లెట్ కన్న బ్యాలెట్ గొప్పదని నినాదాలు చేస్తూ హై స్కూల్ ప్రాంగణం నుండి హనుమాన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అధికారులు, విద్యార్థులు ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు చాలా విలువైనదని, భవిష్యత్తు తరాలకు మనం ఓటు హక్కు గురించి తెలియజేయాల్సింది ఎంతో ఉందని, ఓటును అమ్ముకోవడం వల్ల మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకుంటున్నామని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ కుమారస్వామి, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, కాఫెడ్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రాఘవరెడ్డిపేట లో జాతీయ ఓటర్ దినోత్సవం ర్యాలీ



**టేకుమట్ల జనవరి 25 ప్రజాజ్యోతి న్యూస్ :** 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో బిఎల్ఓ లు తిరుపతి,పృథ్వీరాజ్ మరియు బిఎల్ఓ సూపర్వైజర్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణ లో సీనియర్ ఓటర్ అయిన బత్తిని రాయమల్లు ను శాలువతో సన్మానించి వివిధ కళలలో ప్రతిభగల విద్యార్థులను గుర్తించి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలుతో ప్రశంసా పత్రంలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైంది

**తహసిల్దార్ విజయలక్ష్మి**



**టేకుమట్ల జనవరి 25 ప్రజాజ్యోతి న్యూస్ :** జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని టేకుమట్ల మండల కేంద్రంలో ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ లో ఓటురు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ విజయలక్ష్మి,ఎంపీడీవో అనిత మాట్లాడుతూ సామాన్యుడికి ఓటు వజ్రాయుధం అని గన్ పవర్ కంటే ఓటు పవర్ చాలా గొప్పదని అన్నారు.దేశ స్థితిగతులను ప్రభావితం చేసే ఫవర్ ఓటుకు మాత్రమే ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్,మండల అధికారులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## డి టి ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

**కొత్తగూడ జనవరి25( ప్రజాజ్యోతి :** కొత్తగూడ మండల కేంద్రం లోని యుపిఎస్ స్కూల్ నందు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన డిటిఎఫ్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు చాట్ల పొట్టయ్య గారి అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు ఈసాల లక్ష్మయ్య హాజరైనారు .ఈ సమావేశంలో మొదటగా వాసం. ప్రభాకర్ గారు ప్రధాన కార్యదర్శి నాలుగు సంవత్సరాల నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టినారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులు నివేదికపై సమగ్రంగా చర్చించి నివేదిక బాగుందని, మండల కమిటీ పని విధానం చాలా బాగా ఉందని ఏకాభిప్రాయపడ్డారు. నివేదికను ఏకాభిప్రాయంతో ఆమోదించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎం భాస్కర్ ఎన్నికల అధికారిగా మరియు ఎన్నికల పరిశీలకులుగా ఈ. లక్ష్మయ్య వ్యవహరించగా నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చాట్ల. పొట్టయ్య ప్రధాన కార్యదర్శిగా వాసం. ప్రభాకర్ ఉపాధ్యక్షులుగా జాటోత్. జుమ్మేలాల్, ఈసం. ప్రమీల ,అజ్మీర. కోటేశ్వర్ కార్యదర్శులుగా ఎన్ .సుమన్, బీ దశరథ్ ,ఏలేంద్ర ,డి .సుధాకర్ మరియు జిల్లా కౌన్సిలర్ గా నెల్లుట్ల .భాస్కర్ డి సరస్వతి లక్కాకుల. రమేష్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యాప .బ్రహ్మయ్య సభ్యులుగా ఎన్. కృష్ణమోహన్ విజయ ప్రదీప్ అకాడమిక్ సెల్ ఇన్చార్జులుగా ఎ.రవీందర్ రెడ్డి, మండల.రాజ్ కుమార్, ఎండి పాషా మియా ,భానోత్ వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా అధ్యక్షులు ఎన్ భాస్కర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని బిల్లులను చెల్లించాలని, బకాయి పడ్డ డి ఏ లను విడుదల చేయాలని మరియు పిఆర్సి నివేదికను తెప్పించుకొని పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

